అందాల జీవితాకాశంలో అనుభవాల తీగె మెరుపులుంటాయి. అవి కదిపితే మనసునిండా పరిమళాలే

నారికేళపాకం అలంకార శాస్త్రం అయితే, నారీకేళీపాకం 'కలంకారీ' శాస్త్రమవుతుందేమో!

"ఉష్, మాట్లాడించకు–చదువుకుంటున్నాను, భారతంలో కర్ణపర్వం."

"చదువుకుంటున్నావు సరే. నీ మనసు వెనక జరిగే సందడి వినిపించని మూలు గులు. కర్ణపర్వంగా లేవూ?"

"ఈ మనసు ఒక చీకటి గుహ. దాని లోతూ, వెడల్పూ తెలుసుకున్నవాడు లేడు దానిలోకి చూడకు.. దాన్ని కదపకు – ఏనాడో మూసివేసి - ఇంకోవైపు దూసుకు వచ్చే వెలుగుల కోసం నిరీక్షిస్తున్నాను."

"వెర్రివాడా నువ్వు మూసివేశా నను కున్నా అది మూతపడలేదు"

లోపలినుంచి.

అణచిపెట్టిన అనుభవాల రొద.

జీవిత సత్యాల సన్నని సంగీతం.

తోసుకు రాబోతూన్న జ్ఞాపకాల అల జడి.

ఎంతకని దాచగలవు?

నోరునొక్కి లాభంలేదు. గొలుసు లూడదీసి స్వేచ్ఛగా ఒదులు. కాలుగోర్తీ బయట తిరిగి పిసుగెత్తి, వాటికవే సురిగి పోతాయి.

భారతంలో ద్రౌపదీ –

రామాయణంలో తారా –

పురాణంలో రాధా –

తలుపు వెనకనించి. మనసు మూసిన అగాధాల్లోనించి అరుస్తున్నారు, ఒక్కసారి బయటికి రానిమ్మని.. వాళ్ళు చెప్పింది ధైర్యంగా విను బతుకులోని నిజాలను అంగీకరించు నానార్థాలు చెప్పి మోస గించుకోకు ప్రకృతి ఎంత అందాల హరివిల్లో అంత నారికేళ పాకం!

అంటోంది. అంతరాత్మ –

36 ఏండ్ల కిందట.

ఒక సాయంత్రం ఆరు గంటలు ఎండ విరిగింది; గాలి తిరిగింది. బండి కదిలింది

"ఏమిటీ పొడుపు కథ?"

"మాట్లాడక విను."

కృష్ణమూర్తి చెప్పడం మొదలెట్టాడు భవిష్యత్తు యెరిగి పెట్టినటు.

ఆ అమ్మాయి పేరు సుందరమ్మ. సుందరంభర్త వెంకట్రామయ్య సన్నంచు జరీ కండువా అలవాటులేక జారి పోతూం డగా సర్దుకుంటూ మహా హడావుడిగా వున్నాడు

చాక్లెట్ బార్డరు లేత పసుపు రంగు సిల్కు చీరతో తళతళలాడే ముఖంమీద సూర్యోదయ ంతిబొట్టుతో... జడలో బరు వుగా వేలాడే జాజిచెండుతో, మధ్యతరగతి టాయిలెట్ పూర్తిచేసి సుందరమ్మ శివయ్యచేత రెండు సూటుకేసులూ. ఒక రంగుల బుట్టా ఒంటెద్దు బండిలోకి చేర వేయిస్తోంది.

శివయ్య వాళ్ళ రైతు –

సుందరమ్మకేసి చూస్తూ చెప్పడం మరిచిపోయాను.. ఆ రాత్రి తొమ్మిది గంటలకు సుందరమ్మ మేనమామ కూతురి పెళ్ళి. ఆ వల్లెటూరుకు రైలు లేదు: బస్సు వెళ్ళదు. ఒంటెద్దు బండే శరణ్యం.

వెంకట్రామయ్య పెద్ద ఫ్లాస్కునిండా టీతో మెట్లు దిగుతున్నాడు.

నేను మెట్లెక్కుతున్నాను

వెంకట్రామయ్య ఆశ్చర్యపోడానికి కూడా తీరుబడిలేక "బ్రదర్ నువ్వూ రావాలి. పెళ్ళి కెళుతున్నాం. మనవాళ్ళే గదా! శుభలేఖ వచ్చే వుంటుంది. ఊఁ క్విక్" ఊపిరాడనివ్వలేదు.

తటపటాయిస్తున్నాను.

సుందరం అందుకుంది.

"కావలసిన వస్తువుల కోసమేనా సందేహం? అన్నీ వున్నాయి బయలు దేరండి"

"వాళ్ళ ఆవిడ కూడా రావాలేమో?" భయపడుతూనే వెంకట్రామయ్య చమత్క రించబోయాడు.

"ఊరుకోండి.... సంబడం.... ఆయనేమీ బెంగెట్టుకోరు మీలాగ 9 మైళ్ళ ప్రయాణం. ఆమలండి. అన్నీ మన దగ్గరున్నాయి. మార్చుకోడానికి బటలు, అద్దం, దువ్వెన. వగైరా.... రమ్మనండి. ఏం ఫర్వాలేదు" సుందరమ్మ ఒక్క చురుకు చూపుతో నా కార్యక్రమం సిద్ధమయిపోయింది.

బండెక్కాం, ముగ్గురం.

ముందువైపు పెట్టెలదగ్గర సుందరం–

ఆమెపక్క వెంకట్రామయ్య–

చివర నేను.

బండిలోను, సభలోను, చివర కూచోడం లాభసాటి చట్టున జారిపోడానికి సుళువు.

మట్టిరోడ్డు... సంసార పక్షంగా వుండ వలసినన్ని గోతులు. గతుకులు, సమృ ద్ధిగా వున్నాయి.

చీకటిపడింది.

రోడ్డువక్క యిళ్ళ దీపాల వెలుగు వుండి వుండి గుడ్డి వెన్నెల్లా బండిలోకి పడుతోంది.

గంట గడిచింది.

"బ్రదర్, కొంచెం టీ" అంటూ పెట్టెలమధ్య ఉన్న పేపరు మిల్లు చిమ్నీ అంత ఫ్లాస్కు తియ్యడానికి వెంకట్రా మయ్య వంగాడు.

బండి ఒక చిన్నసైజు గోతిలో పడి లేవబోతోంది, వెంకట్రామయ్య ముందుకు పడ్డాడు.



ఆ ఖాళీలోంచి సుందరమ్మ ఎంత తప్పుకున్నా — తూలి నా బుజంమీద పడింది.
చట్టున సర్దుకుని సిగ్గుతో నవ్వింది.
ఆ సిగ్గు ముఖాన్ని వెలిగించింది.

నా బుజం నిండా జాజిపూల వాసన.
మనస్సులోని ఎక్కడెక్కడి వాసనలనో పెల్లగిస్తోంది! వెంకట్రామయ్య ఏమీ జరగనట్టు నిండు మగతనంతో ఫ్లాస్కు మూతలుతీసి, టీలో, ఒకటి నాకిచ్చి రెండోది తాను తీసుకున్నాడు. సుందరం తన కక్కరలేదంది.

# జీవితసత్యాలు (ఆఖ్యాయిక)



మేం పూర్తి చేశాం.

బండి నడుస్తోంది.

మరో గంట—

దూరంగా వేపచెటుకింద వేలాడేసిన లాంతరు వెలుగులో కిళ్లీకొట్టు— అరల్లో పేర్చిన సోడాలు, డ్రింకులు కనబడుతున్నాయి.

సోడాకొట్టు చూడగానే సుందరమ్మకి దాహం వేసింది. నేను చట్టున దిగి అందుకుంటానన్నాను.

వెంకట్రామయ్య పరమ చాదస్తుడు.

నన్ను దిగనివ్వక తానే బండిలోంచి దూకి బండివాడితో కూడా కొట్టు దగ్గరికి నడిచాడు.

హఠాత్తుగా సుడిగాలి రేగింది.

కళ్ళనిండా దుమ్ము. కళ్ళు మూసుకున్నాను. కళ్ళవెంట నీళ్లు కారుతున్నాయి.

పక్కకు పడేసిన నేప్‌కిన్ (Napkin) కోసం చేతులు చాచాను. నేప్‌కిన్ తగలలేదు.

నున్నటి బుజాలు, జాకెట్ మెత్తదనం తగిలాయి. చప్పున చేయి వెనక్కి తీసుకోబోయాను.

గాజుల చేయి నెమ్మదిగా నా చేయి తీసి యథాస్థానంలో వుంచింది.

సిగ్గుతో ముడుచుకుపోయాను.

ఆమె చిన్నగా నవ్విన నవ్వడి.

అంతా చీకటి.

సంస్కారం కళ్ళెర్ర జేసింది.

మనస్సు నవ్వి వూరుకుంది.

కిళ్లీబడ్డీ కుక్కబొమ్మ పాత గ్రామ్‌ఫోనులోంచి,

"మనసు నిలువ నీదురా, మమత మాసిపోదురా."

పాట వినిపిస్తోంది.

ఆ పాటా, మనస్సు, సర్వం మాసి

ఉచితం ఉచితం ఉచితం

తెల్ల మచ్చలు

ఏ రకం తెల్లమచ్చలైనాసరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన మొదల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మంవలె నుండిపోవును. ప్రచారం కొరకు 1 సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి Address :

Samaj Kalyan (R.L. 78)

(P. O) Katri Sarai (Gaya)



ఒక మనిషి ఎలాంటివాడో తెలుసుకోవాలంటే అధికారాన్నివ్వు.

—యుగోస్లాక్

* * *

ప్రతిభావంతుడు ప్రాణంకన్న ప్రతిభనే ఎక్కువగా పరిగణిస్తాడు. దానికోసం ప్రాణాలను, సుఖాన్ని సైతం త్యాగం చెయ్యడానికి వెనుకాడడు.

—వివేకానంద

* * *

ఆనందంగా ఉండడానికి అవలంబించవలసిన విధానం ఇతరులకు ఆనందం కలిగించడమే.

—ఇంగర్‌సాల్

* * *

నవ్వించడంతోపాటు ఒక కన్నీటి బొట్టును కార్చగలిగిందే ఉత్తమమైన హాస్యం.

—గోపి

* * *

శ్రామికుని జీతం అతని చెమట ఆరిపోకముందే చెల్లించు.

—లింకన్

* * *

నేరం చేసినవాడు భయపడతాడు. భయపడినవాడు శిక్షకు దగ్గరౌతాడు.

—వోల్టేర్

* * *

యవ్వనం అనేది అద్భుతమైన సంపద. దానిని పిల్లల్ని కని పెంచడంతో వృధాచేయడం మహా నేరం.

—బెర్నార్డ్‌షా

సేకరణ :

ఎస్. బషీర్ అహ్మద్, ఎమ్మిగనూర్

పోయి ఎన్నేళ్ళయిందో - డ్రింకులు వచ్చాయి. తాగడం, సీసాలతోసహా బండివాడు డబ్బులిచ్చి రావడం అంతా క్షణంలో జరిగిపోయాయి.

బండి బయలుదేరి మరో గంటకు పెళ్ళి పందిట్లో నిలిచింది.

పెళ్ళివారిల్లు పల్లెటూరు అలంకారాలతో వెలిగిపోతోంది.

సుందరం బండి దిగగానే నెమలిలా పురివిప్పింది. వచ్చిన చుట్టాలు పందిట్లోనూ, వరండాల్లోనూ మూగి ఒకరిమాట ఇంకొకరికి వినపడకుండా చెవులు గింగురుమనేలా ధ్వని చేస్తున్నారు.

సన్నాయి ఊదుతోంది.

చాందినీ ఊగుతోంది.

సుందరం, ఆ గోలలో మాటాడి లాభం లేదని దక్షిణంవైపు వసారాలోకి సామాన్లు పట్టించి— నవ్వుతూ అటువైపు రమ్మని చేతితో సంజ్ఞ చేసింది.

పాతకాలపు పెద్ద మండువా ఇల్లు.

పెళ్ళి బరువంతా ఉత్తరంవైపు ఖాళీ స్థలంలో వేసిన పందిరివేపు ఒరిగింది.

వంటలు, పలకరింపులు, ఎత్తిపొడుపులు, ఎకసక్కాలు ఆ ప్రాంతంలో మోహరించి ఉన్నాయి.

అది సుందరమ్మ రాజ్యం.

అసి వారుగా ఏగునటి బయలు.

కొందరిని నోరారా, కొందరిని చేయారా, కొందరిని చిరునవ్వు విసురుతో, పలకరించి, పలకరింపించుకొని పెళ్ళి పెద్దను తీసుకుని మా దగ్గరకు వచ్చింది.

పలకరింపు లాంఛనా లయాయి.

దక్షిణపు వసారా నానుకుని రెండు గదులు. ఒక దానిలో తమ బస యేర్పరచి రెండో గదిలో నా వసతి స్థిరపరిచింది.

ఒక మడత మంచం, దానిపైన కొత్త జంబుఖానా, తెల్లని దిండూ, మార్చుకొనే బట్టలూ, ప్రసాధన సామగ్రీ అన్నీసిద్ధంగా వున్నాయి.

రాత్రి భోజనాలయినాక 12 గంటలకు సుముహూర్తం. భోజనాల, తాంబూలాల తతంగం ముగిసినా జనం నిద్రపోలేదు.

వెంకట్రామయ్య కాస్సేపు విశ్రమిద్దాం అన్నా. "నిద్రపోడానికి వచ్చాం టండీ- ఇక్కడికి? కబుర్లతో గడిపేస్తాం" అంటూ తుపాకి బారుకు అందకుండా వెళ్ళి సుందరం పెళ్ళివారిలో కలిసిపోయింది.

వెంకట్రామయ్యా, నేనూ ఉసూరుమంటూ బసలోకి చేరుకున్నాం.

ఆ సందట్లో బాకాల్లాంటి అరుపుల్లో నిద్ర - ఆశ ఒదులుకున్నాం.

* * *

పెళ్ళి జరుగుతోంది.

పెళ్ళి కూర్చున్నాం.

సుందరమ్మ "అంగనా మంగనా మంతరే మాధవం" అన్నటు విశ్వరూపంతో పన్నీరుబుడ్డీతో, తాంబూల

సామగ్రితో తిరుగుతోంది. ఆడవాళ్ళకి పెళ్ళిఅంటే జన్మ భైగీలకు స్వేచ్ఛ లాంటిది కాబోలు— ఈ ఆడవాళ్ళు... అణచి ఉంచిన కోరికలు, అవకాశం దొరికితే ఉవ్వెత్తుగా చెలరేగినట్టునిత్యకృత్యపుసుడి గుండాలలోనుంచి ఆటవిడుపులాంటి పెళ్ళి సరదాల్లో పాము పడగ విప్పినట్టు, తామర మొగ అంచులకంటా విప్పారినట్టు. గోదావరికి వరద వచ్చినట్టు, విజృంభిస్తారు.

ఆ ఉరవడికి మగవారు కొంచెం తెలివిగా తప్పుకుని వుండడం శ్రేయస్కరం.

ఆశీర్వచనందాకా వచ్చింది తంతు.

అక్షింత లిచ్చారు

నిద్ర కళ్ళతో మేం విసరిన అక్షతలు ఉభయ పురోహితుల బోడి బుర్రలమీద పడ్డాయి.

పెళ్ళిలో మన ఆశీర్వచనాలు అట్లా తోవ తప్పి ఇంకో చోట పడతాయి గాబోలు!

పెళ్ళి అయింది; బసలోకి వచ్చాం.

వెంకట్రామయ్య సురక్షితంగా బాకీ నిద్రకోసం తన మంచంమీద వొరిగాడు.

నాకు కళ్ళు మండుతున్నాయి.

మడతమంచంమీద నిద్రకు, మెలకువకు మధ్య దొర్లుతున్నాను.

ఎప్పుడు నిద్రపట్టిందో —.

ఎవరో లేపుతున్నారు.. బలవంతంగా కళ్ళు తెరిచాను.

ఎదట సుందరమ్మ;

స్నానంచేసి తల సిట్‌గా దువ్వుకుని జడ కొత్తగా మడచిచుటి ఉప్పాడ జరీ తెల్ల చీరతో ప్రత్యక్షమయింది.

నిద్ర తెర పూర్తిగా జారక, కల చివర అప్సరస సాక్షాత్కరించినట్టుంది.

సంపెంగపూల వాసనతో గాలినిండింది. చప్పునలేచి సర్దుకుంటూ మంచం అంచున కూర్చున్నాను.

"లేవండి ఉప్మా చల్లారిపోతోంది. పెళ్ళికి వచ్చి నిద్రేమిటండీ? ఇదిగో యిక్కడ మొహం కడుక్కోడానికి పెట్టాను. చప్పున కానివ్వండి. ఉప్మా అవుతూవుంటే కాఫీ తెస్తాను."

బల్లమీద ఆవిర్లు కక్కే పొట్లం వుంచి వెళ్ళిపోయింది. ముఖ ప్రక్షాళనం అయింది. పొట్లం తెరిచాను. పదినిమిషాల్లో అమృతభాండంతో జగన్మోహిని లా కాఫీతో సుందరమ్మ వచ్చింది.

"వెంకట్రామయ్యకూడా లేవనివ్వరాదూ? ఏం తొందర? ఇద్దరం కలిసి తిందుంగదా." అన్నాను మర్యాదకోసం మోహమాటంగా - చిరునవ్వుతో సుందరం అంది. ఆయనతో పెట్టుకుంటే ఎండలొస్తాయి. లేపితే విసుక్కుంటారు. ఏమీ అనుకోరు లెండి. ఆయన ధర్మరాజు.

"అంటే?" కొంటెగా అన్నాను.

పక్కున నవ్వి కోరగా చూస్తూ "నేను ద్రౌపదిని కాను లెండి" అంది.

"ద్రౌపది మహా పతివ్రత"

"ఆ బిరుదు ఒక్కటే చాలు మాకు.... ఎన్ని దుఃఖాలనేనా మింగుతూ ఎన్ని అవమానాలనేనా భరించడానికీ గర్వంగా తిరగడానికీ...."

సుందరం పెద్దగా చదువుకోలేదుగాని. అనుభవంతో తూచి తెలివిగా ఆలోచించి చిత్రమైన సంస్కారం సంపాదించిన ఘటం మాటల్లో తీసిపోదు.

చకితుణ్ణయి ఆలోచిస్తున్నాను.

బల్ల దగ్గరగా లాక్కుని కూర్చుంది.

పరిచయం చనువుగా మారి. బెరుకు లేకుండా దగ్గరవుతోందా అనిపించింది.

ఊహించని సంఘటన. ఆశ్చర్యపడుతున్నాను.

"ఉప్మా బాగుందా? స్పెషల్‌గా చేయించాను మరిన్ని జీడి పలుకులు వేయించి". ఆ ఆప్యాయతకు ముగ్ధుణ్ణయి.

"మీ పలుకులకన్న కమ్మనివా అవి?" శ్లేష వెలిగించాను. "ఇంత చీకటితో లేచి యెందు కింత శ్రమ? కాస్త పొద్దు పోతే మాత్రం ఏం పోయింది?"

"మీరు మా గెస్టు ఇంత మాత్రం శ్రద్ధ చూపించడమూ ఒక గొప్పేనా?"

ఆ కళ్ళల్లో తార చురుకూ, రాధ ఆరాధనా మెరుస్తున్నాయి. ఆ నల్లని కాటుక కళ్ళల్లో నిద్రలేని ఎర్రజీరలు.... మబ్బుల మీద హరిపిల్లులు! అంది "మా అక్కయ్యా పిల్లలూ వచ్చారు ఒకటే గోల నిమిషం నిద్ర పోనివ్వలేదు. రాలుగాయలు. దానికి ఒక్కటే విసుగు. రెండు అణిచింది. వాళ్ళు పైస్థాయి అందుకున్నారు. నేను చెరదీసి ఊరుకోబెట్టాను. చంటి వెధవల్ని.. ఈయనకీ విసుగే. పిల్లలు ఏడవకూడదు. పుడితే గిడితే ఏడవని రబ్బరుబొమ్మలు పుట్టాలి మాకు.." సెలవివార నవ్వింది. ఆ నవ్వులో ఏదో 'నలుపు' దాగి వుంది.

"వెంకట్రామయ్యకు పిల్లలంటే విసుగా? ఆశ్చర్యం.. మా పిల్లలను చూసి ఎంత గారాబం చేస్తాడనీ"

"మీ పిల్లలంటేనే ఆ మోజు."

"ఎందుచేతనో" వింతగా అడిగాను.

"మీ పిల్లలు గనక" మీ అన్నచోట వత్తి పలికింది.

ఆలోచిస్తూ అడిగాను, "మీకు పిల్లలంటే అంత యిష్టం అన్న మాట."

"ఔను, పిల్లలు లేనిల్లు ఏమిల్లండీ, పువ్వులు లేని గొడ్డు తీగలాగ."

నీళ్ళు నిండిన కళ్ళతో నవ్వింది.

హేలగా నవ్వుతూ అన్నాను "ఏం మించిపోయింది. వచ్చే యేడాదికి ఏ బాలకృష్ణుణ్ణో ఎత్తుకువస్తారు!"

సుందరమ్మ ముఖం నిండు జాబిల్లిలా వెలిగింది. ఆమె కొంటెతనం కదిలింది.

"ఎక్కణ్ణుంచి? మీ యింట్లోంచా?"

అర్థంకాక ఆలోచిస్తున్నాను.

సుందరం చటున లేచివచ్చి నా చెవి దగ్గర ముఖంపెట్టి "మీవంటి చక్కని కొడుకైతే కావాలి. లేకపోతే వద్దు...."

ఆ మెత్తని పెదవులు చెంపమీద ఆనినట్టు జ్ఞాపకం.... సుందరంతలలోని పూల వాసన ముఖమంతా వ్యాపించి ఊపిరాడనివ్వలేదు.

మనసులో తుఫాను రేపింది.

ప్రేమ మాధుర్యానికీ, మాతృవాత్సల్యానికీ, మధ్య వుండే సన్నని రేఖ.... చెరిగిపోయి కలిసిపోతూన్నట్టపించింది.

"నారికేళపాకము గద. కామినీ హృదయ కావ్య రసజ్ఞత" అన్నమాట... మనస్సులో మోగుతోంది.

సుందరం తళుక్కున మెరిసి వెళ్ళిపోయింది!

వెంకట్రామయ్య యెప్పుడు లేచాడో— అన్నీ పూరిచేసి, తిరుగు ప్రయాణానికి బండి సిద్ధం చేయించి సుందరాన్ని తొందర చేస్తూ నా దగ్గర కొచ్చాడు. ★

## 'హస్త' ప్రయోగం

పశ్చిమ జర్మనీలోని మ్యూనిచ్ క్లినిక్ డాక్టర్లు ఎప్పుడూ సంచలనాన్నే సృష్టిస్తుంటారు. ప్రస్తుతం ఒక రోగి పాదంలోని కొన్ని భాగాలనుతీసి అతనికి ఒక చేతిని తయారుచేసి అమర్చారు. ఈ రోగి టర్కీలో జరిగిన ఒక ప్రేలుడు ప్రమాదంలో తన రెండు చేతులను పోగొట్టుకున్నాడు. మ్యూనిచ్ డాక్టర్లు అతని రెండు పాదాలలోని కాలివ్రేళ్ళపైన కొన్ని భాగాలను తొలగించి ఒక చేతిని తయారుచేశారు. వ్రేళ్ళను తయారు చేయడం వీరికి క్రొత్త కాదు. లోగడ ఒక పియానో విద్వాంసురాలు ఒక ప్రమాదంలో తన బొటనవ్రేలిని పోగొట్టుకుంది. మ్యూనిచ్ డాక్టర్లు ఆ వ్రేలిని తయారుచేసి అమర్చారు. అయితే చేతిని పూర్తిగా తయారు చేయడం యిదే మొదటిసారి.